క్లుప్తంగా

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాలాపూర్ వాసులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని చెరువులు, కుంటలు కబ్జాలనుంచి పరిరక్షించాలని బాలాపూర్‌కు చెందిన గ్రామస్తులు గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఈసన్‌కుంట, పెద్దచెరువు పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అంతేకాకుండా అక్కడ ఫిరంగి నాలాను కూడా కబ్జా చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ఎంపీపీ గడ్డం వెంకటేశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవి, తిమ్మని గిరీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ సభ్యులు

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్ క్రాంతి హిల్స్ కాలనీ వాసుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బద్దం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకట్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా వి.మనోహర్, గౌరవ అధ్యక్షుడిగా సి.యాదగిరిరెడ్డి, సలహాదారులుగా ఎస్.ఆనంద్‌రెడ్డి, బి.రవిందర్‌రెడ్డి, జి.నాగేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శులుగా హాజి ముస్తాఫ్ అలీ, బి.గాలయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కే.రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, న్యాయ సలహాదారుడిగా సీహెచ్.ధనుంజయ, సభ్యులుగా లచ్చిరెడ్డి, శశివర్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం


అధికారులతో కలిసి హయత్‌నగర్ సర్కిల్లో పర్యటిస్తున్న రఘుప్రసాద్

ఎల్‌బీనగర్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడంతో పాటు కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ సీఎన్ రఘు ప్రసాద్ సూచించారు. హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లలో అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా చెత్త పాయింట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీల్లో చెత్త సేకరణను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య, అధికారులు మహమూద్ షేక్, నీలిమా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


నాగరాజుగౌడ్

హయత్‌నగర్ : హయత్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజుగౌడ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఐగా పనిచేసిన రామకృష్ణ ఎస్‌బీకి బదిలీపై వెళ్లారు. మాడ్గుల సీఐగా పని చేసిన నాగరాజ్‌గౌడ్ ట్రాన్స్‌ఫర్‌పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా భూపతి



హస్తినాపురం: వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భూపతి గట్టుమల్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయవాడ, నాగార్జునసాగర్ రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలు నిలిపితే జరిమానాలు విధిస్తామన్నారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని యూటర్న్‌ల వద్ద మాత్రమే వాహనాలను మళ్లించాలని సూచించారు.

చైర్మన్‌కు స్వాగతం

ఆమనగల్లు: గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కు చెంచు సంఘం రాష్ట్ర నాయకుడు, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, గురువారం ఘనంగా స్వాగతం పలికారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ప్రాంతంలోని చెంచు పెంటల పర్యటనకు వెళ్తున్న క్రమంలో ఆయనకు పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు కలిసి స్వాగతం పలికారు.


పనామా చౌరస్తా సమీపంలో కల్వర్టులోకి దూసుకెళ్లిన కారు (ఫైల్)


ప్రశాంత్‌నగర్ ఆర్చి సమీపంలో ..

వరదొస్తే..వణుకే..!

- జాతీయ రహదారిపై అసంపూర్తిగా కల్వర్టుల నిర్మాణం
- ప్రమాదాల బారిన వాహనదారులు
- రెండు రోజుల్లోనే రెండు ఘటనలు

వనస్థలిపురం: ఓ వైపు కొనసా..గుతున్న విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు..మరోవైపు ప్రమాదకరంగా మారిన కల్వర్టులు వాహనదారులకు ప్రాణాంతకంగా మారుతున్నాయి. అసలే వర్షాకాలం రోడ్డుపై వరద ప్రవాహంతో గుంతలు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితుల్లో పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద వరద ప్రవాహంతో రోడ్డు అంచులు తెలియక రెండు కార్లు రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టుల్లోకి దూసుకెళ్లాయి.

ఏడాదిన్నరగా సా..గుతున్న రోడ్డు విస్తరణ పనులు

ఎల్‌బీనగర్ చౌరస్తా నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు చేపట్టిన విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు ఏడాదిన్నరగా సాగుతున్నాయి. కొంత మేర పనులు పూర్తయినప్పటికీ రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న కల్వర్టులు, వాటి పై కప్పు, క్యాచ్‌పిట్‌ల నిర్మాణం పూర్తికాక పోవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది. ఈ నెల 15న భారీ వర్షంలో వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద ఓ కారు డ్రైవర్ రోడ్డు మార్జిన్ తెలియక పక్కనే ఉన్న కల్వర్టులోకి దూసుకెళ్లిపోయాడు. అలాగే 16న మరో కారు పనామా చౌరస్తా సమీపంలోని కల్వర్టులోకి దూసుకెళ్లగా అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు అందులోని వారిని ప్రాణాలతో కాపాడారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ, సంబంధిత అధికారులు కల్వర్టుల నిర్మాణం, దాని పై కప్పు, జంక్షన్ల వద్ద క్యాచ్‌పిట్‌ల పనులు త్వరగా పూర్తిచేయాలని కాలనీలవాసులు, ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.


ఆటోనగర్ వద్ద అసంపూర్తి కల్వర్టు


అభ్యుదయనగర్ కమాన్ వద్ద ..


పనామా చౌరస్తా సమీపంలో ..

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్


చెక్కు ఇస్తున్న మహేందర్, తదితరులు

కందుకూరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెల్లా మహేందర్ పేర్కొన్నారు. బీజేవైఎం, రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ ఊటు మహేందర్ ఆధ్వర్యంలో ప్రముఖ హాకీ క్రీడాకారుడు స్వర్గీయ ధ్యాన్ చంద్ జయంతి, నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని గురువారం బైరాగిగూడ పరిధిలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాల కోసం రూ.20వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గురుకులాల్లో మట్టిలో మాణిక్యాల్లాంటి విద్యార్థులు ఉంటారని, వారిని గుర్తించి ఆయా క్రీడల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. క్రీడలు, చదువులో రాణించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కీర్తి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదీష్, ప్రధానకార్యదర్శి బూర దిలీప్, దళితమోర్చా రాష్ట్ర నాయకుడు మంద పాండు, సంతోష్, శ్రీశైలం, గోవర్ధన్, వరుణ్, ఏబీవీపీ నాయకులు దేవేందర్, అరుణ్, అనిల్, ప్రసాద్, మణికంఠ, వంశీ, నవీన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం తహసీల్దార్‌గా సైదులు


బాధ్యతలు స్వీకరిస్తున్న సైదులు

మహేశ్వరం: మహేశ్వరం తహసీల్దార్‌గా టి సైదులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పని చేసిన రాజశేఖర్ కలెక్టరేట్‌కు బదిలీ కావడంతో మహేశ్వరానికి నూతన తహసీల్దార్‌గా సైదులును కలెక్టర్ శశాంక్ నియమించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న భూ సమస్యలను త్వరితంగా పరిష్కరిస్తానన్నారు. దరఖాస్తు చేసుకున్న కొత్త పట్టా పాసు పుస్తకాలు, మ్యూటేషన్ సక్సేషన్‌తో పాటు ఇతర భూ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. రెవెన్యూ రికార్డుల సవరణ, విద్యార్థులకు కుల, ఆదాయ, నివాసధ్రువ పత్రాలను సకాలంలో అందజేస్తామన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా రక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామన్నారు. అక్కడ బోర్డులు పాతిస్తామని చెప్పారు. అసైన్డ్ భూములు, శిఖం, సీలింగ్ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఉపేక్షించమన్నారు.

ఘనంగా బోనాలు


పులిమామిడిలో మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

కందుకూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బోనాలు ఘనంగా నిర్వహించారు. గూడూరు, కొత్తగూడ, పులిమామిడి, దన్నారం, మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం తదితర గ్రామాల్లో పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మ దేవతల బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్తగూడలో నిర్వహించిన పోచమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరై పూజలు చేశారు. పులిమామిడి, గూడూరులో నిర్వహించిన ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన బోనాలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


కొత్తగూడలో బోనాల ఉత్సవాల్లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

వైద్యశిబిరం విజయవంతం

తలకొండపల్లి: తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఆమనగల్లు లయన్స్‌క్లబ్, కామినేని ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ నేతృత్వంలో గురువారం డాక్టర్లు అఖిల్, అనిల్‌లు 216 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, నాయకులు నరోత్తమ్‌రెడ్డి, బాలకుమార్‌గౌడ్, గిరి, బ్రహ్మచారి, శేఖర్, తిరుపతిరెడ్డి, మధు, మల్లేశ్, పర్వతాలు యాదవ్, లక్ష్మణ్ నాయక్, దేవ్లనాయక్, పవన్, సాయినాథ్, కృష్ణ, గ్రామ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

ఆమనగల్లు: ఎస్ఐ వెంకటేశ్‌ను ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్ఐని డీఎస్‌పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేశ్, బలరాం, శ్రీకాంత్, ప్రవీణ్, హరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీకి..

కడ్తాల్: మండల కేంద్రంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, రాములు, మల్లేశ్‌గౌడ్, ఆంజనేయులు, హన్మానాయక్, నరేందర్‌రెడ్డి, రాంచందర్, వెంకటయ్యగౌడ్, రవి, రాజు, చంద్రయ్య, జంగయ్య, రాములు, కృష్ణయ్య, నర్సింహ, శ్రీనివాస్, వెంకటేశ్, పాండు, గణేశ్, శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.

సర్కారు బడులకు బెంచీలు

ఇబ్రహీంపట్నం: మాజీ సర్పంచ్ తాండూరి జనార్దన్‌రెడ్డి దండుమైలారం జెడ్పీహెచ్‌ఎస్‌కు వితరణ చేసిన బెంచీలను మండల పరిధి గ్రామాల పాఠశాలలకు గురువారం పంపిణీ చేసినట్లు విద్యాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. మనఊరు–మనబడి కింద కొత్త బెంచీలు ఈ పాఠశాలకు మంజూరు కావడంతో.. ఇక్కడి బల్లలను ఆయా బడులకు పంపినట్లు పేర్కొన్నారు. పోచారం 25, రాంరెడ్డిగూడ 10, ఎంపీ పటేల్‌గూడకు 5, నెర్రపల్లికి 20, దండుమైలారం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు 15 పంపినట్లు ఆయన వెల్లడించారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఉమర్‌ఖాన్ గూడ, సంఘీనగర్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత కోరారు. ఈ మేరకు గురువారం ఇబ్రహీంపట్నం డివిజనల్ ఇంజినీర్ పి.యాదగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, స్తంభాల షిఫ్టింగ్, కొత్త పోల్స్ ఏర్పాటు, వేలాడుతున్న తీగలను సరిచేయాలని పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీఈ.. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

వ్యవసాయ అధికారికి సన్మానం

ఆమనగల్లు: మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్‌ను పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీనునాయక్, రైతులు సన్మానించారు. 11 సంవత్సరాల క్రితం ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన శ్రీనివాస్‌గౌడ్.. మళ్లీ ఇక్కడికి బదిలీపై రావడం సంతోషంగా ఉందని రైతులు అన్నారు.
యాచారం: మండల వ్యవసాయ అధికారి రవినాథ్‌ను గురువారం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనువాస్ ఘనంగా సన్మానించారు. స్థానిక రైతు వేదికలో ఏఓతో పాటు పలువురు వ్యవసాయ శాఖ అధికారులను ఘనంగా సన్మానించారు.

పునరావాస కేంద్రం ప్రారంభం


మాట్లాడుతున్న రమణ

చైతన్యపురి: లైంగిక వేధింపులకు గురైన బాలికల కోసం తరుణి సంస్థ ఆధ్వర్యంలో చైతన్యపురిలో ఏర్పాటు చేసిన తరుణి స్వావలంబన పునరావాస, నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైంగిక వేధింపుల బాధితులకు పునరావాసంతో పాటు వారి నైపుణ్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఫెర్నాండేజ్ ఆసుపత్రి వైద్యురాలు ఎవికా ఫెర్నాండేజ్ మాట్లాడుతూ వేధింపులకు గురైన గర్భిణులకు తమ ఆసుపత్రిలో ఉచితంగా డెలివరీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. తరుణి సంస్థ డైరెక్టర్ డాక్టర్ మమతా రఘువీర్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల బాధితుల కోసం తెలంగాణలోనే మొట్టమొదటి కేంద్రాన్ని తామే ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో తరుణి నేషనల్ డైరెక్టర్, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి రఘువీర్, ఎగ్జాగాన్ కంపెనీ ప్రతినిధులు శ్రీలేఖ, బల్లవ్ ముద్ర, తరుణి సంస్థ ప్రతినిధులు మంజుల, జీవిత, రణధీర్, సంతోష్, భార్గవి, జ్యోతి, భవానీ, చైత్రిని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నవరాత్రులకు ఏర్పాట్లు


సమావేశంలో పాల్గొన్న అధికారులు, కార్పొరేటర్లు

ఎల్‌బీనగర్: గణేశ్ నవరాత్రులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హయత్‌నగర్ సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్య అన్నారు. సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్లు, అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో చెట్లకొమ్మలను తొలిగించాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. చెరువులు, బేబీ పాండ్ల వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, రాంకీ సిబ్బందికి సూచించారు. ప్రధాన చౌరస్తాలు, నిమజ్జన ప్రాంతాల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులను కోరారు. నవరాత్రుల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, చింతల అరుణ సురేందర్ యాదవ్ , ఈఈ రమేశ్‌బాబు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ పావనీ, అధికారులు నీలిమా, యాదగిరి, మేధ, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యం చేరుకోవాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అబ్దుల్లాపూర్‌మెట్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించి.. లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని బ్రిలియంట్ విద్యాసంస్థల ఆవరణలో గురువారం బీటెక్ విద్యార్థుల ఓరియంటేషన్ నిర్వహించారు. ఇందులో డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యనందించేందుకు మా విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని చెప్పారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, డిఫెన్స్‌లో ఉద్యోగ అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బ్రిలియంట్ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ రుస్తుం, కేఎస్‌ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర కుమార్, కళాశాల డైరెక్టర్ కసిరెడ్డి రఘోత్తంరెడ్డి, కళాశాల ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన


ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

కడ్తాల్: మండల కేంద్రంలోని సత్యసాయి మందిరంలో స్త్రీ శక్తి లలితాంబిక బృందం, సాయి మందిర దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లలితా పరమేశ్వరి యంత్ర విగ్రహ ప్రతిష్ఠాన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం మండపారాధన, హోమం, జలాధివాస హోమం, మంత్ర పుష్పం, చండీహోమం, ధాన్యాదివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎలికంటి జ్ఞాన ప్రసూనాంబ శర్మ, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శేఖర్‌గౌడ్, బీచ్యానాయక్, జహంగీర్, ప్రభు, రాఘవాచారి, శ్రీనివాస్, మల్లేశ్, మల్లప్ప, రాములు, వెంకటేశ్వర శర్మ, ఇమ్రాన్, స్త్రీ శక్తి లలితాంబిక బృందం సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి నిధులు ఇవ్వండి

కడ్తాల్: అన్ని రంగాల్లో వెనుకబడిన గిరిజనుల సంక్షేమాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గిరిజనుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు రూ.10 వేల కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధి గానుగుమార్ల తండాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మారుమూల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, అదే విధంగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత మాకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 320కి పైగా గిరిజన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో చేపట్టి, ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు ఉప్పల వెంకటేశ్, దశరథ్‌నాయక్, విజితారెడ్డి పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి


ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రజనీవిఠల్‌రెడ్డి

హస్తినాపురం: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ గుమ్మకొండ రజనీవిఠల్‌రెడ్డి అన్నారు. సాగర్‌రోడ్డు హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్‌లో విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జీలు, టోపీలు అందించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ వల్ల విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఎన్నికలపై అవగాహన కలుగుతుందన్నారు. అంతకుముందు నిర్వహించిన చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, స్కూల్ ప్రిన్సిపాల్ కె.విజయకుమార్‌రావు, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.